# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

శనివారం | 30 | మార్చి | 2024 పేజీలు: 8


## ప్రపంచం మానవాళికి శాంతిని, ప్రేమను పంచిన దేవుడు ఏసుక్రీస్తు

ఎమ్మెల్యే బిఎల్ఆర్... ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

2




# రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి హామీ ఇచ్చిన అధిష్టానం...?



పార్లమెంట్ ఎన్నికల తరువాత మంత్రివర్గంలో రాజగోపాలునికి స్థానం..! భువనగిరి ఎంపీ అభ్యర్థి గా చామల కిరణ్ కుమార్ రెడ్డికి కోమటిరెడ్డి బ్రదర్స్ మద్దతు...

సంస్థాన్ నారాయణపురం,మార్చి 29, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ నాయకుడు, ఫైర్ బ్రాండ్ గా పేరుగాంచిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం మంత్రి పదవిని ఖాయం చేసినట్టు తెలుస్తుంది. ఈ మేరకు అధిష్టానం ఖచ్చితమైన హామీ ఇచ్చిన తర్వాతనే కోమటిరెడ్డి బ్రదర్స్ భువనగిరి పార్లమెంటు స్థానంలో పోటీ నుంచి తప్పుకోవడానికి అంగీకరించినట్లుగా తెలుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల అనంతరం మంత్రివర్గ విస్తరణ చేసి అందులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వడం ఖాయం గా మారినట్లు తెలుస్తుంది. ఈ మేరకు అధిష్టానం హామీ తర్వాతనే భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి లైన్ క్లియర్ అయినట్లుగా తెలిసింది. ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపి నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన సమయంలోనే ఏఐసీసీ నాయకులు ప్రభుత్వం ఏర్పడగానే మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ..మిగతా 2లో



## కెవిఆర్ స్టీల్ ఇండస్ట్రీని ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పారిశ్రామిక వేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 29(ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్రములో పారిశ్రామిక వేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని,వారికి కావలసిన వసతులు కల్పించి,మెరుగైన విద్యుత్ సరఫరా చేసి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సూర్యాపేట రూరల్ మండలం గాంధినగర్ నందు యువ పారిశ్రామిక వేత్త కంకణాల వెంకట పద్మజ నెలకొల్పిన కెవిఆర్ స్టీల్ ఇండస్ట్రీ ని మాజీ మంత్రి,నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా లో పరిశ్రమల స్థాపనకు యువ పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని అన్నారు.పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా కెవి రామారావు సంస్మరణార్ధం ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి సరఫరా పథకాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కెవిఆర్ స్టీల్ ఇండస్ట్రీ ఎండి కంకణాల శ్రీహర్ష,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## ఇంటర్ ప్రవేశాల్లో కార్పొరేట్ల ఇష్టారాజ్యం

నిడమానూరు, మార్చి 29 (ప్రజాజ్యోతి): ప్రస్తుత విద్యా సంవత్సరం ముగియకముందే వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభించేశారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల వారు. విద్యను వ్యాపారంగా చేసి ఆఫర్ల పేరుతో ఇప్పుడే అడ్మిషన్ తీసుకుంటే 30 నుండి 50% రాయితీ ఉంటది, భవిష్యత్‌లో ఎలాంటి ..మిగతా 2లో

## ప్రపంచంలోనే శక్తివంతమైన ఆయుధం చదువు

జర్నలిజంలో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయం సూర్యాపేట జిల్లా ఎస్పీ బి.కే.రాహుల్ హెగ్డే

4



# రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి హామీ ఇచ్చిన అధిష్టానం...?

**మొదటి పేజీ తరువాయి...**

ఎన్నికల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ తమ సత్తా చాటి ఉమ్మడి జిల్లాలో ఉత్తమ ఫలితాలను రాబట్టిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ఏర్పడగానే మొదటి విడతలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం లభించింది. అదే సమయంలోనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సైతం ఏఐసీసీ నాయకుల హామీ మేరకు మంత్రి పదవి వస్తుందని ప్రచారం జరిగింది. కానీ ఆ సమయంలో మంత్రి పదవి రాజగోపాల్ రెడ్డికి దక్కలేదు. దీనితో పార్లమెంట్ ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి భువనగిరి పార్లమెంటు సీటును ఆశించి పోటీలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ సలహాదారు సునీల్ కొనుగోలు చేసిన సర్వే లోను, రాజగోపాల్ రెడ్డి సొంతంగా చేయించిన సర్వేలలోనూ కోమటిరెడ్డి లక్ష్మి అభ్యర్థిగా ఉంటే అధిక మెజారిటీతో గెలవనున్నట్లు గా తేలింది. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం డైలమాలో పడిపోయింది. పిసిసి ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీకి, సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడిగా ఉన్న చామల కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి ఎంపీ సీటు ఇవ్వడం కత్తి మీది సాములాగా మారింది. రాజగోపాల్ రెడ్డికి గతంలో ఇచ్చిన హామీ మేరకు మంత్రి పదవి ఇవ్వడమా లేదంటే భువనగిరి ఎంపీ సీటును రాజగోపాల్ రెడ్డి సతీమణికి ఇవ్వడమా అనేది తేల్చుకోలేకపోయారు. ఎఐసిసి నాయకులు పలు దఫాలుగా జరిపిన చర్చల అనంతరం కాంగ్రెస్ అధిష్టానం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో ఏఐసీసీ దూత దిగ్విజయ సింగ్ ఫోన్లో చర్చలు జరిపినట్లుగా తెలుస్తుంది. ఈ చర్చలలో తనకు ఏఐసీసీ గతంలో ఇచ్చిన హామీ మేరకు మంత్రి పదవి ఇస్తే భువనగిరి ఎంపీ బరి నుంచి తప్పుకోవడానికి రాజగోపాల్ రెడ్డి ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. మంత్రి పదవిని ఇస్తే పార్టీని ప్రతిపక్షాలను గాడిలో పెడతానని, అభ్యర్థి ఎవరైనా తాను ముందుండి గెలిపిస్తానని అధిష్టానానికి రాజగోపాల్ రెడ్డి హామీ ఇవ్వడంతో అధిష్టానానికి భువనగిరి ఎంపీ సీటు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వడానికి లైన్ క్లియర్ అయినట్లుగా తెలిసింది. దీనితో బోనగిరి సీటును చామల కిరణ్ కుమార్ రెడ్డికి వెంటనే ప్రకటించారు.



**భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు నల్లేరు మీద నడకే...**

భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా గెలుపు నల్లేరు మీద నడకగానే భావించాల్సి ఉంటుందని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే రుజువు చేస్తున్నాయి. భువనగిరి పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల కు 8.07 లక్షల ఓట్లు సాధించి ఆరు ఎమ్మెల్యే స్థానాలను గెలుపొందారు. బిఆర్ఎస్ పార్టీ 5.60 లక్షల కోట్లను సాధించి ఒక్క ఎమ్మెల్యే స్థానాన్ని గెలుపొంది మిగిలిన ఆరు చోట్ల ద్వితీయ స్థానాన్ని పొందారు. బిజెపి అభ్యర్థి కేవలం 74 వేల ఓట్లను మాత్రమే సాధించారు. దీనితో కాంగ్రెస్ అభ్యర్థి భువనగిరి పార్లమెంటు స్థానంలో గెలుపొందడం సునాయసమేనని స్పష్టమవుతున్నది.

**కోమటిరెడ్డి బ్రదర్స్ ను కలిసిన చామల కిరణ్ కుమార్ రెడ్డి..**

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను ప్రత్యేకంగా కలిశారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపుకు ముందుండి సహకరించాలని వారిని చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. త్వరలోనే ఏడు నియోజకవర్గాలలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, నాయకులను కార్యకర్తలను కలుస్తానని కిరణ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ప్రతి ఒక్క కార్యకర్త తన గెలుపుకు సహకరించాలని ఆయన కోరారు.

# ఇంటర్ ప్రవేశాల్లో కార్పొరేట్ల ఇష్టారాజ్యం

**మొదటి పేజీ తరువాయి...**

అదనపు ఫీజు ఛార్జీలు ఉండవంటూ విద్యార్థినీ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రలోభాలకు గురిచేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి మూడు నెలల ముందే కార్పొరేట్ పాఠశాలలు, ఇంటర్ కళాశాలల వారు ముందస్తు ప్రవేశాలకు తెరలేపాయి. ప్రస్తుతం పదో తరగతి వార్షిక పరీక్ష రాస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెబుతూ విద్యార్థులకు సీటు రిజర్వు చేస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు తీసుకుంటున్నా, అడ్మిషన్లు ప్రారంభం అని ప్రచారాలు చేస్తున్న అధికార యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది.

కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, ప్రధాన పట్టణాలతో పాటు పలు ప్రాంతాల్లో పీఆర్ఓలను నియమించుకున్నాయి. వీరు పదో తరగతి విద్యార్థులు తల్లిదండ్రులను మచ్చిక చేసుకొని ఇంటర్‌లో ప్రవేశాలు కల్పిస్తున్నారు. ముందస్తు ప్రవేశాలకు మాత్రమే ఫీజులో రాయితీ ఉంటుందని నమ్మబలుకుతూ కనీసం 60 శాతం ఫీజును ముందే తీసేసుకుంటున్నారు. ఆ మాత్రమైనా చెల్లించకపోతే ఐడీ నెంబర్ రాదని భయపెడుతున్నారు. ఇప్పటికే కొన్ని విద్యాసంస్థలు అడ్మిషన్లు అయిపోయాయి అని బోర్డులు కూడా పెట్టాయి.

**-భారీగా ఫీజు వసూళ్లు....**

నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు అక్షరాలతో లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్నాయి. పాఠశాలల్లో ఎల్‌కేజీకే లక్ష రూపాయల పైన ఫీజు, అడ్మిషన్ ఫీజు 20 వేలు వసూలు చేస్తున్నారు. అంతే కాకుండా పాఠశాల ఆవరణలోనే పుస్తకాలు యూనిఫామ్, ఇతర స్టేషనరీ వస్తువుల పేరుతో లక్ష వరకు దండుకుంటున్నారు. ఎంపీసీ ,బైపీసీ (ఐఐటీ, నీట్) పేరుతో ఏడాదికి డే స్కాలర్ విద్యార్థికే రూ.90 వేల నుంచి రూ.లక్షన్నర వరకు ఫీజులు నిర్ణయించారు. ఇదే గ్రూప్ విద్యార్థులు ప్రత్యేక క్యాంపస్ హాస్టల్ అని చదువుకోదలిస్తే ఒక్క




సంవత్సరానికే రూ.2.50,000 లక్షల వరకు ఖర్చవుతుంది. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని కొన్ని కళాశాలల్లో రెండు సంవత్సరాల ప్యాకేజీ పేరుతో 6 లక్షల రూపాయలు వసూలు చేస్తున్న వైనం. సీఈసీ, ఎంఈసీ, హెచ్ఈసీ గ్రూప్ సివిల్స్ ఫౌండేషన్ పేరుతో కొత్త కోర్సును పరిచయం చేస్తూ సుమారు రూ.1.65 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. సీఈసీ, ఎంఈసీ గ్రూప్స్ సీఏ, ఇతర పేర్లు జోడించి రూ.2 లక్షలకు పైనే డిమాండ్ చేస్తున్నారు.

**-ఉక్కు పాదం మోపాలి....**

అడ్మిషన్ల కోసం విద్యా సంవత్సరం ప్రారంభమయ్యాక పాఠశాలల్లో, ఇంటర్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేశాక ప్రవేశాలు తీసుకోవాలి. అంతవరకు ఎలాంటి ప్రచారాలు చేయకూడదు. అడ్మిషన్లు తీసుకోవద్దు పీఆర్‌వోల ద్వారా అడ్మిషన్లు చేసుకోకూడదు. కానీ పాఠశాలల వారు, ఇంటర్ కళాశాలల వారు నిబంధనలను తుంగలో తొక్కి కార్పొరేట్ సంస్థలు అడ్డగోలు ప్రచారానికి తెరలేపుతున్నారు. తోక పేర్లతో, అడ్మిషన్లు ప్రారంభమంటూ, అనుమతి లేని ప్రాంతాలల్లో విద్యాసంస్థల నిర్వహణ పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో , కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్న అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడరు. వాటిపై చర్యలు తీసుకోలేని స్థితిలో ఉన్నారు

కార్పొరేట్ పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు చేస్తున్న విద్యా దోపిడిని అరికట్టాలి. విద్యాశాఖ, ఇంటర్ బోర్డు అధికారులు పాఠశాలలను, కళాశాలలను తనిఖీ చేసి వారి సౌకర్యాలు, వసూలు చేస్తున్న ఫీజుల వివరాలు తెలుసుకొని నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలను, కళాశాలలను సీజ్ చేయాలి. నిత్యం ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై అధికారుల పర్యవేక్షణ ఉంటే వారు నిబంధనలు పాటిస్తారు కానీ అధికారులు చూసి చూడనట్లు వత్తాసుగా వ్యవహరించడం వల్లే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలవారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారం, అడ్మిషన్లు నిర్వహిస్తు, లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై ఉక్కుపాదం మోపాలని పలువురు పేర్కొంటున్నారు.



## ప్రపంచం మానవాళికి శాంతిని,ప్రేమను పంచిన దేవుడు ఏసుక్రీస్తు -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు**

మిర్యాలగూడ, మార్చి 29, (ప్రజాజ్యోతి): ప్రపంచం మానవాళికి శాంతిని,ప్రేమను పంచిన దేవుడు యేసు క్రీస్తు అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) అన్నారు. గుడ్ ఫ్రైడే పర్వదినం పురస్కరించుకొని నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. ఉట్లపల్లి గ్రామంలోని అగ్ని మినిస్ట్రీస్ చర్చిలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు మార్గం అందరికీ అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

## మసిద్‌కు కుర్చీల బహూకరణ



మునగాల మార్చి 29 (ప్రజాజ్యోతి): మునగాలజిమండల పరిధి లోని మాధవరం గ్రామంలోని మదీనా మసిద్ కు గ్రామానికి చెందిన గొట్టిపర్తి శ్రీరాములు వారి తల్లిదండ్రులు జానయ్య-లక్ష్మీ ల జ్ఞాపకార్థం శుక్రవారం సుమారు 35 వేల విలువైన 60 కుర్చీలు బహూకరించారు. ఇంత మంచి సహకారం అందించిన శ్రీరాములు ను మదీనా మస్జిద్ సభ్యులు శాలువాతో సత్కరించారు. కులమతాలకు భిన్నంగా కుర్చీలు బాహకరించిన శ్రీరాములను పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ సదర్ షైక్. సైదా,హస్సేన్, బుజ్జులు, బొజ్జమియా,నాగుల్, పఖీర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## తాడోజు శ్రీకాంతరాజు అరెస్ట్ రిమాండ్

తిరుమలగిరి మార్చి 29 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన మోత్కూర్ రోడ్ లో ఉన్నటువంటి 20 గుంటల భూమిని 2022 సంవత్సరంలో తిరుమలగిరి మున్సిపల్ గ్రామస్తుడైన ఇమ్మడి సోమ నరసయ్య తన అనుచరులతో దౌర్జన్యంగా చంపుతామని బెదిరించి భయపెట్టి కొట్టి బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఫిర్యాదు విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఈరోజు అట్టి కేసులో సంబంధం ఉన్న తాడోజ్ శ్రీకాంత్ రాజ్ అలియాస్ నాగరాజ్ నివాసం మాసిరెడ్డిపల్లి 2. పత్తేపురం విజయ్ తండ్రి యాదగిరి నివాసం తిరుమలగిరి లను అరెస్ట్ చేసి సూర్యాపేట కోర్టు జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం హాజరు పరచామని ఎస్ ఐ కే సత్యనారాయణ గౌడ్ తెలిపారు

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 29 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలో గుడ్ ఫ్రైడే పురస్కరించుకుని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన క్రైస్తవులు. ఈ సందర్భంగా స్థానిక గిల్లిగల్లు, బాపిస్ట్ చర్చిల్లో క్రైస్తవ సోదరులు ఏసుకు సిలువ వేసిన రోజు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు తిమోతి జాకప్ రాజ్ దేవిడ్ ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.



# టెట్‌తో సంబంధం లేకుండా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్



మిర్యాలగూడ, మార్చి 29, (ప్రజాజ్యోతి): ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడానికి టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలనే నిబంధనను ప్రభుత్వం తొలగించాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు.శుక్రవారం బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.గతం లో అన్ని అర్హతల అనంతరం డిఎస్సి పరీక్ష రాసి మెరిట్ వచ్చిన వారినే ఉపాధ్యాయులుగా నియమించారని గుర్తు చేశారు. మరో వైపు ఉపాధ్యాయులు పదోన్నతి పొందడానికి జీవో టెస్ట్,ఈవో టెస్ట్ లు ఉన్నాయని వాటి ఆధారంగానే పదోన్నతులు ఇస్తున్నారని మధ్యలో టెట్ పరీక్ష పాస్ కావాలనే నిబంధనతో ఉపాధ్యాయులు అయోమయానికి గురవుతున్నారనీ అన్నారు. ప్రభుత్వం,విద్యాశాఖ అధికారులు తక్షణం స్పందించి టెట్ పరీక్ష తో సంబంధం లేకుండా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎప్పుడో 20-25 సంవత్సరాల క్రితం ఎంపికైన ఉపాధ్యాయులు ప్రస్తుతం టెట్ పరీక్షల్లో అర్హత సాధించడం అసాధ్యమని అన్నారు. కొత్త కొత్త నిబంధనల పేరుతో ఉపాధ్యాయులకు పదోన్నతులు రాకుండా అడ్డుకుంటున్నారని చెప్పారు. ఎస్సిఈఆర్టి ఈ విషయమై సమగ్ర చర్చలు జరిపి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని తద్వారా ఉపాధ్యాయ పదోన్నతులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్క నాయక్,శ్రీను నాయక్,లాలు నాయక్, దేవి, కొట్యా నాయక్, సైదా నాయక్, జమ్ము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే



వైద్యాధికారి స్రవంతి

పెన్ పహాడ్ ప్రతినిధి మార్చి 29 (ప్రజా జ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలలో సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే లో భాగంగా శుక్రవారం ధూపహాడ్ గ్రామంలో డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు దూపహాడ్ గ్రామములో ఒక డెంగ్యూ కేసు జి జి హెచ్ నుండి ఎలిసా టెస్ట్ చేసి డిక్లేర్ చేసినారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ గ్రామములో ప్రజలు ఎటువంటి అనారోగ్యం ఏర్పడిన వైద్యాధికారులను సంప్రదించాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతులు ఎప్పటికప్పుడు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, కూరగాయలు వంట పాత్రలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, పాత తొట్లలో పాత టైర్లలో నీరు నిలవ ఉండడం వలన దోమలు వచ్చే అవకాశం ఉన్నదని ప్రజలు జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉన్నదని ఆమె అన్నారు. దోమల నివారణ కొరకు వీధులలో బ్లీచింగ్ పౌడర్, హైడ్రోక్లోరైడ్, బ్లీచింగ్ చల్లించ డము టేమోఫాస్ పిచికారి చేయించడం జరిగినది. గ్రామపంచాయతీ వారి సహకారంతో పిచికారి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ రవీందర్ నాయక్, పి హెచ్ ఎన్ అనంతలక్ష్మి, హెచ్ ఇ ఓ లు, చంద్రశేఖర్ రాజు, శ్రీనివాసు, సైదులు, ఏఎన్ఎం లు సుజాత, నసీమా, ఆశా వర్కర్లు శారద, లక్ష్మి, ఇందిరా, సుజాత ,పంచాయితీ కార్యదర్శి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కినపల్లి గ్రామంలో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

నార్కట్ పల్లి మార్చి 29( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం అక్కినపల్లి గ్రామంలో అన్ని రెవిన్యూ సేవలు అందించే మీసేవ కేంద్రం లేక ఆ గ్రామ ప్రజలు ఎన్నో అవస్థలు



పడుతున్నారని, తక్షణమే అక్కినపల్లి గ్రామంలో మీసేవ కేంద్రం ఏర్పాటుకై నార్కట్పల్లి ఎమ్మార్వో వెంకటేశ్వరరావుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య మహారాజ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొమ్ము యాదయ్య మహారాజ్ మాట్లాడుతూ అక్కినపల్లి మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు విద్యార్థులు, నిరుద్యోగులు సైతం ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు

రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





భూదాన్ పోచంపల్లి, మార్చ్ 29 (ప్రజాజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని ప్రతి ఒక్కరు క్రీడలో రాణించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణ కేంద్రంలోని పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తడక రమేష్ వైస్ చైర్మెన్ బత్క లింగస్వామి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్ నేతాజీ యువజన సంఘం ఉపాధ్యక్షులు తడక గౌరీ శంకర్ కౌన్సిలర్ కుడికల అఖిల బలరాం పద్మశాలి యువజన సంఘం గౌరవ అధ్యక్షులు సురపల్లి రాము పలాధి యాదగిరి, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి యుగేందర్ ఉపాధ్యక్షులు రుద్ర చందు ప్రధాన కార్యదర్శి అడేపు అరవింద్ సహాయ కార్యదర్శి అటిపాముల దర్శెందర్ కోశాధికారి సురపల్లి జగదీష్ సంఘం సభ్యులు మదినాల మహేష్ బోగ సాయి తేజ ముషం శ్రీనివాస్ ఉదయ్ కుమార్ ఎలే శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి బివి నాగరత్న



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 29 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని రత్నాసారి సెంటర్ మరియు టూరిజం పార్కును సుప్రీంకోర్టు న్యాయమూర్తి బివి నాగరత్న సందర్శించారు. వారు గతంలో తమిళనాడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. ఈ సందర్భంగా పోచంపల్లి ఇక్కత్ చీరల తయారివిధానం దగ్గరుండి పరిశీలించారు. అనంతరం చేనేత కార్మికుల నైపుణ్యంను ప్రశంసించారు.

# అన్‌రేటెడ్ ప్రిన్సెస్ ఆఫ్‌ది వరల్డ్ 2024 ఫైనల్స్‌లో సూర్యాపేట బాలిక

అభినందించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 29 (ప్రజాజ్యోతి): కమిషన్ ఫర్ ఉమెన్ చెస్ మరియు వరల్డ్ చెస్ ఫెడరేషన్ ఫిడే సంయుక్తంగా టోర్నీలో వేదికగా నిర్వహించిన క్వీన్స్ ఆన్లైన్ ఫెస్టివల్ 2024 లో రాడికల్ చెస్ అకాడమీకి చెందిన కప్పల ఇందిరా అండర్ 16 విభాగంలో ఏడు ఆరు రౌండ్లు గెలిచి ఫైనల్ కు ఎంపిక అయింది లీగ్ దశలో 193 దేశాలు క్రీడాకారులు పాల్గొన్నారు.ఆసియా యూరప్ అమెరికా ఆఫ్రికా ఖండాల నుంచి 400 పైగా క్రీడాకారులు పాల్గొన్నారు లీగ్ దశలో ఏడుకు ఆరు పాయింట్లు గెలిచి ఫైనల్కు అర్హత సాధించిందని కోచ్ ఎడవెల్లి అనిల్ కుమార్ ఒక ప్రకటనల తెలిపారు.ఈ విజయం పట్ల సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే ఫైనల్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. రాష్ట్ర చెస్ అసోసియేషన్ ఆనందం వ్యక్తం చేసింది బాలికను తోటి క్రీడాకారులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.



# జాతీయ స్థాయి పోటీలకు చింతలపాలెం అమ్మాయి



చింతలపాలెం మార్చి 29 (ప్రజాజ్యోతి):- బీహార్ రాష్ట్రం పాట్నా లో జరిగే జాతీయ స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు మండల కేంద్రానికి చెందిన చింత్రియాల అమూల్య తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపిక కావడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్ ప్రకటించినట్లు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి తెలిపారు. బీహార్ రాష్ట్రంలోని పాట్నాల్లో మార్చి 31 నుండి ఏప్రిల్ 3 వరకు జరగబోయే 33 వ జాతీయ జూనియర్ కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా చింతలపాలెం నుండి చింత్రియాల అమూల్య ఎంపిక అవడం సూర్యాపేట జిల్లాకు, చింతలపాలెం మండలానికి గర్వకారణం అన్నారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

చిలుకూరులో మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను



చిలుకూరు: మార్చి 29 (ప్రజా జ్యోతి): మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను అన్నారు. శుక్రవారం చిలుకూరు గ్రామంలో జరిగిన ఏఐవైఎఫ్ మండల సమావేశంలో మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతం పేరుతో దేశం చీలిపోయిందని ఘాటుగా విమర్శించారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి యువత తగ్గిన బుద్ధి చెప్పి ఓడిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు అనంతుల రాము, కడారు మధు, కిషోర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ఆరాధన కార్యక్రమం



నాగారం మార్చి 29 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నాగారం. ఫణిగిరి. వర్ధమానుకోట. ఈటూరు. .పేర బోయిన గూడెం. పస్తాల. గ్రామాలలో గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినారు. పనిగిరి గ్రామంలో బిషప్ ప్రభుదాస్ కమ్యూనిటీ చర్చి సంఘం మరియు సంఘ కాపరి జి రత్నాకర్ ఆధ్వర్యంలో సిఎస్ఐ మిషన్ కాంపౌండ్ నుండి పనిగిరి గ్రామంలోని సి ఎస్ ఐ చర్చి వద్దకు ఏసుక్రీస్తు సిలువ మోయుట ప్రదర్శించినారు. ఈ సందర్భంగా రత్నాకర్ చర్చిలో ప్రసంగిస్తూ ఏసుక్రీస్తు మహోన్నత క్షమాపణ సంపన్నుడు అని తన దేహానికి మేకులు. కొడుతున్న వారిని కూడా క్షమించండి అంటూ వేడుకున్న దయార్థ హృదయుడని తెలిపారు. ప్రపంచ మానవాళి కొరకు తన ప్రాణం పెట్టి తన స్వ రక్తం తో మనల్ని మన పాపముల నుండి విడిపించుటకు ఈ భూమి మీదకు దైవ కుమారుడు యేసు క్రీస్తు వచ్చి సర్వ మానవాళి రక్షణ కొరకు ప్రాణం పెట్టి మనల్ని ఈ లోక పాపము నుండి ఏసుక్రీస్తు విడిపించాడని. యేసు క్రీస్తు సిలువపై పలికిన చివరి ఏడు మాటలు వివరిస్తూ ఆయన సంఘ సభ్యులకు వివరించారు. మనం మనసు మార్చుకోమని చెప్పిన గ్రంథం పాపాలను విడిచిపెట్టి సత్యంలో నడవాలని బోధించిన సత్యవాక్యం బైబిల్ అని పాపాల నుండి విముక్తి కలిగించడం కోసం తనను తాను సంతోషంగా త్యాగం చేసుకున్న రోజు అందుకే ఈరోజులే మంచి రోజుగా ఆవిస్తారని సంఘ కాపరి జీ రత్నాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ముదిగొండ లాజరు. కర్నీ మాణిక్యం. పెరమళ్ళ జాన్ వెస్లీ. నీరుడు జోసెఫ్. యాట భాస్కర్. బషమండ్ల సుధాకర్. గోరంట్ల లక్ష్మయ్య. చిలుకూరి కిరణ్. చిలుకూరి యాకోబు. ఏర్పుల వెంకన్న. .వేమల్ల ప్రకాష్. చిలుకూరి సామెల్ చిలుకూరి జయరాజు. భాషమల్ల పరమేష్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి గిరిజన మోర్చా అసెంబ్లీ ఇన్చార్జిగా బాలు నాయక్ నియామకం



మఠంపల్లి మార్చి 29 ప్రజా జ్యోతి: భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా హుజూర్నగర్ నియోజకవర్గం ఇన్చార్జిగా బానోతు బాలు నాయక్ ను నియమిస్తు తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కళ్యాణ నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. రానున్న పార్ల మెంటు ఎన్నికల్లో భాగంగా నల్గొండ పార్లమెంట్ పరిధిలోని హుజూర్నగర్ నియోజకవర్గం గిరిజన మోర్చా ఇన్చార్జిగా మఠంపల్లి మండలంలోని కొత్త దొనబండ తండా గ్రామానికి చెందిన బానోతు బాలు నాయక్ ను రాష్ట్ర కమిటీ నియమించింది. బానోతు బాలు నాయక్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బులోపేతానికి నా వంతుగా కృషి చేస్తానని, నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి గెలుపుకై కృషి చేస్తానని ఉన్నారు. అదేవిధంగా నా నియమాకానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులుకు, బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, రాష్ట్ర నాయకురాలు శ్రీలత రెడ్డి, నర్సింగ్ గౌడ్ మరియు మండల పార్టీ అధ్యక్షులు వివిధ మోర్చాల నాయకులు ఎల్లయ్య, కోటిరెడ్డి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇంచార్జ్ ఎంపీవోగా దుర్గాప్రసాద్



నడిగూడెం, మార్చి 29, ప్రజా జ్యోతి: నడిగూడెం మండల పంచాయతీ అధికారిగా వై దుర్గాప్రప్రసాద్ ను ఇంచార్జ్ మండల పంచాయతీ అధికారిగా బాధ్యతలు అప్పగించినట్లు ఈ నెల 28న జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ ఒక ప్రకటనలో తెలిపారు. వై దుర్గాప్రసాద్ నడిగూడెం గ్రామ పంచాయతీలో గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నట్లు తెలిపారు...

# నేడే కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం

## విజయవంతం చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు

మఠంపల్లి మార్చి 30 ప్రజా జ్యోతి : శనివారం మధ్యాహ్నం 12 నుండి 2 గంటల వరకు హుజుర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామములో నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ ముఖ్య నాయకుల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించబడుచున్నది. ఈ సమావేశమునకు ముఖ్య అతిధులుగా ఏఐసీసీ ఇంచార్జి శ్రీమతి దాప దాస్ మున్షి,ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి,నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, ఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు,కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి ,మాజీ మంత్రివర్యులు కుందూరు జానరెడ్డి,నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి,మరియు నల్లగొండ పార్లమెంటు పరిధిలోని శాసనసభ్యులు,మాజీ మంత్రులు, మాజీ శాసనసభ్యులు,వివిధ హోదాలో ఉన్న నాయకులు ఇట్టి కార్యక్రమానికి హాజరువుతున్నారు.కావున ప్రతి గ్రామం నుండి 10 మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.





# ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎక్సైజ్ దాడులు



పాలక వీడు, మార్చి 29 (ప్రజాజ్యోతి): ఎక్సయిజ్ శాఖ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా సారా నిర్మూలన కై ప్రత్యేక డ్రైవ్ ని చేయాలని ఆదేశాల నేపథ్యంలో సూర్యాపేట జిల్లాఎక్సయిజ్ అధికారి లక్ష్మ నాయక్ ఆధ్వర్యంలో హుజుర్నగర్ లోని మట్టంపల్లి ,పాలకీడు మండలాలలో పలు గ్రామాల్లో హైదరాబాద్ స్టేట్ ఎక్సయిజ్ టాస్క్ ఫోర్స్ తో పాటు నల్గొండ ఎన్ఫోర్స్మెంట్, సూర్యాపేట డి.టి.ఎఫ్ ,కోదాడ స్టేషన్ తో పాటు హుజుర్నగర్ ఎక్సయిజ్ సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించారు.



## పాలకీడు మండలంలో

పాలకీడు ఎస్ ఐ లక్ష్మి నర్సయ్య తో కలిసి మీగడం పాడు తండాతో పాటు బెట్టేతండాలో విస్తృతంగా దాడులు నిర్వహించి సుమారు 750 లీటర్ల బెల్లం వాష్ ను ధ్వంసం చేయడమైనది. ఇట్టి దాడులలో జిల్లా ఎక్సయిజ్ అధికారి లక్ష్మ నాయక్తో పాటు, సిఐలు చంద్రశేఖర్, రాకేష్, మల్లయ్య, శంకర్లతో పాటు ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రఘువీర్ రెడ్డికి బహిరంగ క్షమాపణలు చెప్పాలి

## జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్



హాలియా,మార్చి29(ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి పై తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు మానుకొని బహిరంగ క్షమాపణలు చెప్పాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన మిడియా సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో మచ్చలేని మహా నాయకుడి కుమారుడు రఘువీర్ రెడ్డి అని అన్నారు. ఎన్నో మంత్రి పదవులు చేపట్టి ఆ పదవులకే వన్నె తెచ్చిన మహా నాయకుడి కుమారుడు రఘువీర్ రెడ్డి అని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇసుక మాఫియా, అరచకాలు,దొంగ నోట్ల మార్పిడి అమాయక మహిళలను ఇబ్బందులు పెట్టే నిచబుద్ధి నీది అని,ఎదిరించిన యుగేందర్,నగేష్ అనే అమాయక యువకులపై అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు నమోదు చేసి దాడులు చేసిన ఘనత నీది అని దుయ్యబట్టారు. మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అనే స్థాయి నీది కాదని అన్నారు. గడచిన 30 సంవత్సరాలు రాజకీయాలలో మచ్చలేని మహా నాయకుడుగా నిలిచిన జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డిని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. రఘువీర్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను మానుకొని తక్షణమే క్షమాపణలు చెప్పకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉం టుందని యువజన నాయకుడు రాజా రమేష్ యాదవ్ హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పగడాల నాగరాజ్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగారెడ్డి,నకిరేకంటి సైదులు మాదిగ, అజ్జు,నరసింహా, రాజశేఖర్,నాగరాజు,మహేష్, శ్రీకాంత్, సాగర్, వినోద్ యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవం

మిర్యాలగూడ, మార్చి 29, (ప్రజాజ్యోతి): తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో పార్టీ జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యుడు, నియోజకవర్గ ఇన్చార్జ్ బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దుర్భర పరిస్థితులు నెలకొన్న సమయంలో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రతి ఒక్కరిలో రాజకీయ చైతన్యం తీసుకువచ్చారని, అభివృద్ధికి బాటలు వేసిన ఘనత ఆయనదేనన్నారు. తాము అధికారంలో ఉన్నా,లేకపోయినా ప్రజా సమస్యలపై పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ వద్దే బోయిన శ్రీనివాస్,రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు నసీరుద్దీన్ బాబా, చిలకల వెంకన్న, ఏచూరి అనంత రాములు,చెవుల వెంకటేశ్వర్లు,గర్దాస్ ప్రభాకర్, గంధం సత్యనారాయణ, దాసోజు కాంతా చారి, సజ్జల వెంకటరెడ్డి, నవీన్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నడిగూడెం, మార్చి 29, ప్రజా జ్యోతి: మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ 42 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ జెండా ను



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 42 సంవత్సరాల క్రితం హైదరాబాద్ కేంద్రంగా బడుగు బలహీన వర్గాలకు బాసటగా స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు పార్టీకి అంకురార్పణ చేసారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజ్యాధికారం కల్పించే లక్ష్యంతో నాడు పెట్టిన పార్టీ నేటికీ బడుగు బలహీన వర్గాల మదిలో చెరగని ముద్రవేసిందన్నారు. పేదవారు అర్ధాకలితో అలమటిస్తున్న తరుణంలో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదవారి ఆకలి తీర్చారన్నారు. సగం ధరకే జనతా వస్త్రాలు,అందరికీ పక్కా ఇళ్ల నిర్మాణం తదితర సంక్షేమ పథకాలు అందించారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఏర్పడిన పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణలో పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గుండు నాగేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు షేక్ జహీర్, కార్యదర్శి దేవ రంగుల వీరన్న, పలు గ్రామాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీతయ్య, వట్టికూటి నర్సయ్య, చక్రాల పిచ్చయ్య, ఆంజనేయులు, వెంకటి, వెంకన్న, మహేష్, శ్రీను, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు**



మఠంపల్లి మార్చి 29 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్యతో కలిసి మఠంపల్లి మండల కేంద్రంలో శనివారం పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలని( బికేయంయు) అనుబంధ సంఘమైన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించామని కానీ వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అనగా ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి 28రూపాయలు మాత్రమే పెంచి ఉపాధి కూలీల వేతనాన్ని 300 రూపాయలు చేశారని ఇది అత్యంత బాధాకరమైన అంశం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలకు 300 రూపాయల కూలీ నిర్ణయించడం అశాస్త్రీయమని కచ్చితంగా రోజుకు ఆరు వందల రూపాయలు ఇవ్వాలని రద్దు చేసిన వేసవి అలవెన్సు పునరుద్ధరించాలని 40 డిగ్రీల ఎండలు ఉన్నందున పని ప్రదేశంలో ఓ ఆర్ ఎస్ మరియు మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అలాగే క్యూబిక్ మీటర్ రేటును 400 పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పుడు గ్యాస్ ధర కేవలం 450 రూపాయలు ఉండేదని కానీ నేడది 1200 రూపాయలకు పెరిగిందని అంటే మూడు రెట్లు పెరిగిపోయిందని కానీ ఉపాధి కూలీలకు ఇచ్చే వేతనం ఎందుకు మూడు రెట్లు కావడం లేదని ఆయన ప్రశ్నించారు. నేడు అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రైతాంగ మరియు వ్యవసాయ కూలీల గ్రామీణ పట్టణ కార్మికుల వ్యతిరేక ప్రభుత్వం అని అయినా మూడోసారి మేమే అధికారంలోకి వస్తామని విర్రవీగుతున్నారని ఎందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ఓటు వేయాలి అని అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో విదేశాల్లో ఉన్న లక్ష కోట్లు వెలికి చేస్తామని చెప్పి మాట తప్పినందుకు ఓటు వేయాలా అని సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసినందుకు ఓటు వేయలా అని, వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు కార్పొరేట్ శక్తులతో చేతులు కలిపి మూడు నల్ల చట్టాలు తెచ్చి రైతాంగం నడ్డి విరిచేందుకు ప్రయత్నించగా తిరగబడ్డ రైతులపై దాష్టికం తో సుమారు 1000 మంది రైతులను పొట్టన పెట్టుకున్నందుకు బిజెపికి ఓటు వేయాలా అని ఆయన ప్రశ్నించారు. కాబట్టి చైతన్యానికి మారుపేరైన తెలంగాణ ఓటర్లు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి దాని మిత్రపక్షాలకు వ్యతిరేకంగా ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం చేస్తాము

**చిలుకూరు రెండో వార్డులో పైప్ లైన్ మరమ్మత్తుల పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో, కార్యదర్శి**



చిలుకూరు: మార్చి 29 (ప్రజా జ్యోతి): గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కారం చేస్తామని ఎంపీడీవో చిలుకూరు గ్రామ ప్రత్యేక అధికారి గిరిబాబు అన్నారు. శుక్రవారం చిలుకూరు గ్రామ పరిధిలోని రెండో వార్డులో మంచినీటి పైపు లైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ మంచి నీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు. గ్రామస్తులు కూడా నల్లాల ద్వారా వచ్చే మంచినీటిని వృధా చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్, ధర్మయ్య గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



పెన్ పహాడ్ ప్రతినిధి మార్చి 29 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చర్చిలలో కీర్తనలతో, దేవుని వాక్యంతో దేవుని ఘనపరిచారు. ఈ సందర్భంగా ధూపహడ్ మందిరం దైవ సేవకులు పాస్టర్ గంటేపంగి ఇమ్మానియేల్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రజలను పాప దోషముల నుంచి రక్షించేందుకు సిలువపై తన రక్తాన్ని చిందించారన్నారు. ఏసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏసుక్రీస్తు మృతి చెంది,పాపలను రక్షించడం కోసం సమాధిలో నుంచి తిరిగి మూడవ రోజు లేచి వచ్చాడు. అందుకే ఏసుక్రీస్తు సత్యం, జీవము, మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకురాలు పాస్టర్ అమ్మ, నన్నెపంగా ఇజ్రాయిల్, మాతంగి రవి సైదులు, గుగ్గిళ్ళ మత్తం, మేకల సామిల్, గుగ్గిళ్ళ విజయ్, మధు క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.





## మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

భువనగిరి,మార్చ్ 29(ప్రజాజ్యోతి ): మహనీయుల జయంతి ఉత్సవా లను జయప్రదం చెయ్యాలని యాదాద్రి భువనగిరి,జిల్లా కేంద్రంలో డాక్టర్,బాబు జగ్జీవన్ రామ్ భవనంలో,ఏర్పాటుచేసిన వివిధ రాజకీయ పార్టీల కుల సంఘాల ప్రజా సంఘాల వామపక్ష,సంఘాల నాయకుల సమావేశం 26 వ వార్డ్ కౌన్సిలర్,ఈరపాక నర్సింహ అధ్యక్షతన జరిగిన సమావేశం అనంతరం పలువురు మాట్లాడుతూ,ఏప్రిల్ మాసంలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునే విదంగా ఏప్రిల్ 5 న భారత మాజీ ఉప ప్రధాని,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులను పురస్క రించుకొని అంబేద్కర్ జయంతి రోజున,భువనగిరి పట్టణంలో నిర్వహించే భీమ్ యాత్రను జయప్రదం చేయాలని కోరారు.

ఈకార్యక్రమంలో.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు,రత్నపురం మండలం సిపిఎం,పార్టీ పట్టణ అధ్యక్షులు మాయ కృష్ణ సిపిఐ మండల,నాయకులు వేషాల అశోక్ బర్రె జహంగీర్ బట్టు రామచంద్రయ్య బార్ అసోసి యేషన్ ఉపాధ్యక్షురాలు, కలకుంట్ల,జయ సిపిఎం పార్టీ నాయకులు,కొండమడుగు నరసింహ అనంతలకృష్ణ వివిధ సంఘాల,నాయకులు ఎం ఎస్ పి జిల్లా,అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ సందెల శ్రీనివాస్,మాదిగ టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిలుగొండ శివశంకర్,సిరిపురం శివలింగం ఇటుకల దేవేందర్ గ్యాస్ చిన్న బర్రె నరేష్,కొల్లూరు గణేష్ బసాని మహేందర్ రవి నాయక్ బర్రె,ప్రమీల బట్టు,నరసింహా రావు మెడి కొటేష్ కలకొండ రాము,నాగరాజు,కొటేష్ నాగరం శంకర్ లు తదితరులు పాల్గొన్నారు

# తనపై దాడికి పాల్పడ్డ వారిపై ఫిర్యాదు చేసి 5రోజులైనా... పోలీసులు పట్టించుకోవడం లేదంటూ గిరిజన యువతి ఆవేదన



మిర్యాలగూడ, మార్చి 29, ( ప్రజా జ్యోతి ): అకారణంగా తనపై దాడికి పాల్పడ్డ నిందితులపై మిర్యాలగూడ రూరల్ పోలిస్టేషన్ లో ఫిర్యాదు చేసి ఐదు రోజులైనా పోలీసులు పట్టించుకోవటం లేదంటూ మండలంలోని కొత్త సామ్య తండాకు చెందిన గిరిజన మహిళ జ్యోతి ఆరోపణలు వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 25వ తారీఖున హెూలీ పండుగ సందర్భంగా మనసులో పెట్టుకొని గ్రామానికి చెందిన ధనావత్ చందు, సైదా, కుమార్, వనిత తదితరులు తనపై తన కుటుంబ సభ్యులపై అకారణంగా ఘర్షణకు దిగారని తెలిపారు. ఘర్షణ జరిగిన కొంత సమయానికి కారులో పదిమంది దుండగులు వచ్చి, చందు సైదా వనితలతో కలిసి తమపై కర్రలు రాళ్లతో దాడులకు పాల్పడ్డారని, ఈ దాడిలో తన తలకు చేతులకు గాయాలయ్యాయని తెలిపారు. ఈ సంఘటనపై అదేరోజు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ నేటి వరకు నిందితులపై ఎఫ్ఐఆర్ చేయకపోగా, తమని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధి పేరు చెప్పుకొని చందు తిరిగి తమపై పెదింపులకు పాల్పడుతున్నారని అతని వలన తమకు ప్రాణహాని ఉందని అన్నారు. తమకు న్యాయం జరగకపోతే జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఆమె వెంట ధనావత్ మంగ, సైదా తదితరులు ఉన్నారు. ఈ విషయంపై మిర్యాలగూడ రూరల్ ఎస్సై నరేష్ కుమార్ ను వివరణ కోరగా హెూలీ పండుగ రోజు ఇరువర్గాలు ఘర్షణకు పాల్పడ్డారని, కానీ తాము గ్రామంలో మాట్లాడుకుంటామని చెప్పారని, లేనిపక్షంలో ఇరువర్గాలపై కేసు నమోదు చేస్తామన్నారు.

# ఎవరు వున్నా...పోయినా.. కేసీఆర్ వెంటే వుంటా..

## మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు
## నూతన పార్టీ కార్యాలయం ప్రారంభం



మిర్యాలగూడ, మార్చి 29, ( ప్రజా జ్యోతి ): పార్టీలో ఎవరు ఉన్నా పోయినా తాను మాత్రం పార్టీ అధినేత కేసీఆర్ వెంటే ఉంటానని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో నూతనంగా బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిలు విచ్చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా బి ఆర్ ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరాగా, పార్టీ కార్యాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ అధికారం కోల్పోవడంతో రాష్ట్రవ్యాప్తంగా కొందరు నాయకులు పార్టీ మారుతున్నారని, తాను కూడా పార్టీ మారతానని కొందరు పనిగట్టుకొని వదంతులు వ్యాప్తి చేస్తున్నారని ఇది సరైనది కాదని అన్నారు. చివరి వరకు తాను కేసీఆర్ వెంటే ఉంటానని పార్టీ మారేది లేదని అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తలకు 24 గంటలు అందుబాటులో ఉండేందుకు నూతనంగా పార్టీ కార్యాలయాన్ని పట్టణం నడిబొడ్డున ఏర్పాటు చేశామని అన్నారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వంద రోజుల్లోనే కాంగ్రెస్ బాగోతం ప్రజలకు అర్థమైందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరు నగర్ భార్గవ్, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ,యువనేత నల్లమోతు సిద్ధార్థ, చిట్టిబాబు నాయక్, నామిరెడ్డి యాదగిరి రెడ్డి, కుందూరు వీర కోటిరెడ్డి, ఏ నాగార్జున చారి, బాలాజీ నాయక్, ఆంగోతు హాథీరాం, కుర్ర సేవియా, మట్టపల్లి సైదా యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కట్నం కోసం వేధింపులు

## వివాహిత మృతి





పెన్ పహాడ్ ప్రతినిధి మార్చి 29(ప్రజా జ్యోతి): అదనపు కట్నం కోసం భర్త అత్త వేధింపులు తట్టుకోలేక యువతి ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన శుక్రవారం నాగులపాటి అన్నారం లో జరిగినది. పెన్ పహాడ్ ఎస్ ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన పిండిపోలు అయోధ్య కూతురు చందనను మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఆనందం వేణుతో గత మూడు సంవత్సరముల క్రితం వివాహం జరిగినది. ఆనందం చందన భర్త వేణు ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం రైల్వే శాఖలో ఉద్యోగం చేస్తున్నాడు. వీరికి 18 నెలల కుమారుడు ఉన్నాడు. వీరి కాపురం సజావుగా జరుగుతున్న సమయంలో అత్త ఆనందం విజయలక్ష్మి ,భర్త వేణు అదనపు కట్నం తేవాలని వేధిస్తుండగా ఆనందం చందన తన తల్లి తండ్రుల వద్ద అన్నారంలో జీవనం గడుపుతున్నది. కుటుంబ తగాదాలతో గత సంవత్సరం భర్త ఆనందం వేణు పై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని బెదిరించడంతో మనస్థాపం చెంది ఇంటిలో శుక్రవారం తెల్లవారు జామున ఉరి వేసుకుని మృతి చెందినదని ఎస్సై తెలిపినారు. మృతదేహాన్ని పెన్ పహాడ్ తాసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి రవి, సీఐ సురేందర్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించినారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కు తరలించారు

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ తరపున డిమాండ్



అడ్డగూడూరు మార్చి 29 ప్రజా జ్యోతి న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఈరోజు వరకు ప్రకటిస్తున్న ఎంపీ పార్లమెంటు స్థానాలలో ఒక్క ఎంపీ సీటు కూడా గౌడు లకు కేటాయించలేదు తెలంగాణ లో గౌడులకు కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ప్రాధాన్యత ఇస్తుందో ఈ పార్లమెంట్ టికెట్ల కేటాయింపులోనే తెలుస్తుంది తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గౌడ్ అన్నలారా గౌడ ఎంప్లాయిస్ గౌడ విద్యార్థి గౌడ మహిళా గౌడ మేధావి వర్గం గౌడ అఫీషియల్స్ వివిధ గౌడ సంఘాల నాయకులారా మీరు ఆలోచించండి ఆలోచించి మాట్లాడే సమయం ఆసన్నమైంది కాబట్టి తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అనేక గౌడ సంఘాల లీడర్లు గౌడ సంఘాల నాయకులు ఉన్నారు మన గౌడుల యొక్క సమస్యలను పార్లమెంటులో వినిపించడానికి కాంగ్రెస్ పార్టీలో ఒక్క పార్లమెంటు స్థానం కూడా కేటాయించలేదు వెంటనే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మా గౌడ్లకు ఎంపీ టికెట్ కేటాయించాల్సిందిగా తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ డిమాండ్ చేశారు గౌడుల యొక్క ప్రాధాన్యతను తెలంగాణ రాష్ట్రంలో తగ్గించడానికి ఇదొక కుట్రగా భావించాల్సిన సమయం ఆసన్నమైంది కావున దయచేసి అందరూ ఆలోచించి మన గౌడులకు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ స్థానం కేటాయించే విధంగా మనం అడగాల్సిన పోరాటం చేయాల్సిన అవసరం కూడా ఉండదని డిమాండ్ చేస్తూ వెంటనే కాంగ్రెస్ పార్టీ ఎంపీ గౌడలకు టికెట్ కేటాయించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కమిటీ-హైదరాబాద్.

# నేడు పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం -రూరల్ ఏ ఇ అమర్ సింగ్



మిర్యాలగూడ, మార్చి 29, ( ప్రజా జ్యోతి):కరెంటు మరమ్మతులు చేయుట కొరకు మిర్యాలగూడ మండలం లోని నంది పాడు సబ్ స్టేషన్ పరిధిలో నేడు శనివారం నాడు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని రూరల్ ఏఈ అమర్ సింగ్ తెలిపారు.

33 కె.వి కరెంటు లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించుట కొరకు సబ్టేషన్ పరిదిలో ఉన్న గ్రామాలు చిల్లపురం, చిల్లపురం తండ, శాంతినగర్, ఐలాపురం, కుంటకిందితండా, వాటర్ ట్యాంక్ తండ, నంది పాడు, రవీంద్ర నగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడు తుందని, కరెంటు గృహ వినియోగదారులు, వాణిజ్య వినియోగదారులు రైతులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలని కోరారు.

# మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు

**ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు అభినందనీయులు... మాజీ ఎమ్మెల్యే చందర్రావు, టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి**

కోదాడ టౌన్ మార్చి29 ( ప్రజా జ్యోతీ): రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం పుణ్యకార్యమని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని 17వ వార్డులో ఆవార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును వారుప్రారంభించి మాట్లాడారు. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు అన్నారు. మండువేసవిలో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరుల ఉపవాసాలు దీక్షలు విజయవంతం కావాలన్నారు ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరావు, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు పాండురంగారావు, కౌన్సిలర్ గంధం యాదగిరి , దావల్, దేగ శ్రీధర్, రజనీకాంత్ ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# బడుగు బలహీన వర్గాలదే తెలుగుదేశం

**టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్**

సంస్థాన్ నారాయణపురం, మార్చి 29, (ప్రజా జ్యోతి) : తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు చెందినదని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేశారు. స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జక్కలి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాడు బడుగు బలహీన వర్గాలకు అనేక ఇబ్బందులు ఉండేవన్నారు. వారి పరిస్థితిని చూసే స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. కేవలం 9 నెలల కాలంలోనే తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ వంటి వసతులు కల్పించాలని సదాశయంతో ఎన్టీ రామారావు ముందుకు నడిచారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించి ఆకలి తీర్చారన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటికీ తేవాలనే ఉద్దేశంతో మాండలిక వ్యవస్థను ప్రవేశపెట్టారని వివరించారు. పటేల్ ,పట్వారి వ్యవస్థలను రద్దుచేసి ప్రజలకు మేలు చేశాడన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతాన్ని నమ్మి పేదల కోసం అహర్నిశలు కృషి చేశాడు అన్నారు. తాత్కాలికంగా తెలంగాణలో పార్టీకి కొన్ని ఇబ్బందులు వచ్చిన మళ్లీ పూర్వవైభవం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి అవ్వారి సుబ్బారావు, ఉపాధ్యక్షులు ముత్యాల విజయ్ కుమార్, కొలను వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీపతి రామ్ రెడ్డి, నాయకులు నర్రి నరసింహ, పగిళ్ల రవీందర్, గోపరాజు బిక్షం, వలిగొండ మాధవ్, వావిళ్ళ సత్తయ్య ,మోగుదాల రాములు, బొడ్డుపల్లి అంజయ్య, అప్పిడి మల్లారెడ్డి, నల్లబోతు నరసింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముప్పారం అండర్ టన్నెల్ (యూటీ)వద్ద బ్రిడ్జికి రంధ్రాలు.. పొంచి ఉన్న ప్రమాదం

**అక్రమ ఇసుక రవాణాతో యూటికి పొంచిన ప్రమాదం**

**ప్రమాదకరంగా ముప్పారం యూటీ వద్ద అక్రమంగా ఇసుక తరలించగా తేలిన సీసీ బెడ్**

**అధిక లోడ్, అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు**

**యూటీ వద్ద బ్రిడ్జికి రంధ్రాలు**

నిడమనూరు,మార్చి 29(ప్రజాజ్యోతి): మండలంలోని ముప్పారం అండర్ టన్నెల్ (యూటీ) వద్ద ఇసుక అక్రమ రవాణా,వాహనాల రాకపోకలతో ప్రమాదకరంగా మారింది. సాగర్ ఎడమకాల్వ కోసం వాగుపై యూటీ నిర్మాణం చేపట్టినారు. ఈవాగు నుంచి వరద నీరు నిడమనూరు చెరువులోకి వస్తుండేది. ఈ వాగు పైన సాగర్ కెనాల్లో సాగు నీరు నల్గొండ, ఖమ్మం జిల్లా పాలేరు వరకు వెళ్తాయి. సాగర్ ఎడమ కాలువ కట్ట మీదుగా వాహనాల రోకపోకలు సైతం సాగుతాయి. గత ఖరీఫ్ , రబీ సీజన్లలో సాగు నీరు విడుదల లేకపోవడం, వర్షాలు సైతం లేకపోవడంతో వాగులో నీరు లేకుండా పోయింది. దీంతో వాగులోని ఇసుకను అక్రమంగా రాత్రి వేళల్లో తరలించి కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. వాగులలో ఇసుక తరలింపు సరిపోక అండర్ టన్నెల్ (యూటీ) ఖానాల మధ్య సైతం ఇసుకను తరలిస్తున్నారు. ముప్పారం యూటీపైన వాహనాలు అధికంగా రాకపోకలు సాగిస్తుండడంతో వంతెన పూర్తి స్థాయిలో దెబ్బతిన్నది.అదేవిధంగా రైతులు పొలాల వద్ద అవసరాల కోసం ఏర్పాటు చేసిన వంతెన దానిపై ఎక్కువ సంఖ్యలో అధిక లోడుతో వాహనాలు రాకపోకలు సాగించడం వల్లన వంతెన,కాల్వ కట్టకు ప్రమాదం పొంచి ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఇది ఇలా ఉంటే అనుముల మండలం నుంచి కూడా అక్రమంగా ఇసుక తరలింపు చేసే వాహనాలు దొంగదారిన ముప్పారం అండర్ టన్నెల్ (యూటీ)పై నుంచి వెళ్లుతున్నాయి . ఎన్నెస్పీ అధికారులు ముప్పారం అండర్ టన్నెల్ (యూటీ)ని సందర్శించి ప్రమాదం జరుగక ముందే అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు సరైన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని కోరారు.













# పార్లమెంట్ సన్నాక సమావేశం విజయవంతం చేయాలి

## యువజన నాయకుడు ఈశ్వర్ నాయక్

మఠంపల్లి మార్చి 29 ప్రజా జ్యోతి : మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో జరిగే నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సన్నాక సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా హాజరై విజయవంతం చేయాలని మఠంపల్లి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఈశ్వర్ నాయక్ కోరారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ పెద్దలు,ఏఐసిసి ఇన్చార్జిలు, మాజీ మంత్రులు, శాసనసభ్యులు,పార్టీ అభిమానులు, ఇతరులు పాల్గొన్నారు కావున సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.